# శుభోదయం!


ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 210 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | గురువారం 23 అక్టోబర్ 2025




# మూడేళ్ల ముందు నుంచే ప్రచారం



**ఇక ఇప్పటికే సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్ అంటూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసింది కూటమి.**

- రేపో మాపో ఎలక్షన్ అన్నట్లుగా..సీఎం చంద్రబాబు అప్పుడే ప్రచారం స్టార్ట్ చేశారు
- ఎక్కడికి వెళ్లినా మీ ఓటు మాకేనని అభ్యర్థిస్తున్నారు
- ప్రతీ అంశంలో ప్లస్‌లు, మైనస్‌లు బేరీజు వేసుకుని మరీ ముందుకెళ్తున్నారు.
- కూటమిలో గ్యాప్ రాకుండా..ప్రజల్లో ప్రభుత్వంపై బ్యాండ్ నేమ్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే.. ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు.
- ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా అధికార, విపక్షాలు ప్రతీదాన్ని అడ్వాంటేజ్‌గా మల్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు.
- మళ్లీ వైసీపీ వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఉదాహరణలతో మరీ చెబుతున్నారు
- ఏ పథకం అయినా కార్యక్రమం అయినా జనం మధ్యనే చేస్తున్నారు

**విజయవాడ**

ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల టైమ్ ఉంది. కానీ రేపో మాపో ఎలక్షన్ అన్నట్లుగా..సీఎం చంద్రబాబు అప్పుడే ప్రచారం స్టార్ట్ చేశారు. ఎక్కడికి వెళ్లినా మీ ఓటు మాకేనని అభ్యర్థిస్తున్నారు. ప్రతీ అంశంలో ప్లస్‌లు, మైనస్‌లు బేరీజు వేసుకుని మరీ ముందుకెళ్తున్నారు. కూటమిలో గ్యాప్ రాకుండా..ప్రజల్లో ప్రభుత్వంపై బ్యాండ్ నేమ్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే.. ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు.రేపే నోటిఫికేషన్. పది రోజుల్లో ఎలక్షన్స్. ఈ ఎన్నికలు చాలా కీలకం అన్నట్లుగా ఉంది ఏపీ రాజకీయం. ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా అధికార, విపక్షాలు ప్రతీదాన్ని అడ్వాంటేజ్‌గా మల్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు పొలిటికల్ స్టెప్పులు ఆసక్తికరంగా మారాయి. కూటమిగా అధికారంలోకి వచ్చి 15 నెలలు అయిందో లేదో..అప్పుడే రాబోయే ఎన్నికల కసరత్తును స్పీడప్ చేశారు.ఏపీలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు - మిగతా3లో





## టీసీఎస్ బాటలోనే వాల్ మార్ట్

- హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలు నిలిపివేత..!
- ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న టెక్ సంస్థల్లో గందరగోళం
- వాల్‌మార్ట్ హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం

# డేటా సెంటర్లకు ఏపీలో అపారమైన అవకాశాలు





- ఏపీ-యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేందుకు సహకారం ఇవ్వండి
- దుబాయ్‌లోని భారత ఎంబసీ ప్రతినిధుల భేటీలో సీఎం చంద్రబాబు
- అమరావతిలో రూ.100 కోట్లతో ప్రపంచ స్థాయి గ్రంథాలయానికి శోభా గ్రూప్ విరాళం

**దుబాయ్**

ఆంధ్రప్రదేశ్-యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేలా సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయిలోని భారత రాయబార కార్యాలయం ప్రతినిధులను కోరారు. పెట్టుబడుల సాధనకు, నవంబర్ నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానాలు పలికేందుకు యూఏఈలో మూడు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం సీఎం చంద్రబాబు దుబాయ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా దుబాయ్, అబుదాబి దేశాల్లో భారత రాయబార కార్యాలయం ప్రతినిధులతో సీఎం భేటీ అయ్యారు. దుబాయ్ ఇండియన్ - మిగతా3లో





## కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమంపై ప్రజల్లో సంతృప్తి

- రాష్ట్రంలో 75 శాతం కంటే ఎక్కువ మంది ప్రజలు సంతృప్తి స్థాయిలో ఉన్నారు
- ఆర్టీజీఎస్ ద్వారా నిర్వహించిన సర్వేలో వెల్లడి
- రాష్ట్ర గృహ నిర్మాణ - సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**అమరావతి**

రాష్ట్రంలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలపై రాష్ట్ర ప్రజల్లో 75 శాతం మందికి పైగా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు ఆర్టీజీఎస్ ద్వారా నిర్వహిస్తున్న సర్వేలో వెల్లడైనట్లు రాష్ట్ర గృహ నిర్మాణ - సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి - మిగతా3లో



## మహిళలకు శాశ్వత ఉద్యోగం

- తేజస్వీ భారీ హామీ
- తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 'జీవికా దీదీ'లకు ఉద్యోగం పర్మినెంట్ చేయడంతోపాటు, నెలకు రూ.30 వేల జీతం
- ప్రస్తుతం ఎన్‌డీఏ ప్రభుత్వం చేపడుతున్న 'జీవికా దీదీ' పథకంలోని లోపాలను చక్కదిద్ది, మహిళలకు అండగా ఉంటాం



## మా నాన్న తర్వాతి సీఎం

- ఆయనే'.. బాంబు పేల్చిన సిద్ధరామయ్య కుమారుడు
- ప్రగతిశీల మనస్తత్వం కలిగిన నాయకుడు అవసరం
- అలాంటి నాయకుడికి సిద్ధరామయ్య మార్గదర్శకుడిగా ఉంటారు

## దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్న వాయు కాలుష్యం

- ప్రమాదకర స్థాయికి చేరుకున్న గాలి కాలుష్యం..
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- మరోవైపు రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగ కమ్మేసింది








## ఇండియన్ రూపీకి రిజర్వ్ బ్యాంక్ అండ..

- రూపాయి బలోపేతం కోసం భారీగా చర్యలు
- డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు
- డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది.

## ఆక్వా రంగ అభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి అభినందనీయం



- ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం ఏపీ రైతులకు కొత్త అవకాశాలకు నాంది
- ఆస్ట్రేలియాలో ఏపీ ఆక్వా రైతుల అభివృద్ధి దిశగా మంత్రి లోకేష్ ఆలోచనలకు మంత్రి అచ్చెన్న అభినందనలు

**అమరావతి**

రాష్ట్ర ఆక్వా రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు మంత్రి నారా లోకేష్ గారు చేస్తున్న కషి అభినందనీయం అని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం కొత్త అవకాశాలకు నాంది కానుందని ఆయన అన్నారు. అమెరికా విధించిన అధిక సుంకాల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఏపీ ఆక్వా ఉత్పత్తులకు కొత్త మార్కెట్లు కల్పించాలనే లోకేష్ దూరదష్టి ప్రశంసనీయం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో - మిగతా3లో

# టీసీఎస్ బాటలోనే వాల్‌మార్ట్

అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న టెక్ సంస్థల్లో గందరగోళం నెలకొంది. ఈ ఫీజు పెంపు కారణంగా, వీసా అభ్యర్థులను నియమించుకోవడంలో పలు టెక్ సంస్థలు వెనకడుగు వేస్తున్నాయి. ట్రంప్ నిర్ణయంతో ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్-1బీ వీసాదారులను అమెరికాలో ఉద్యోగులుగా నియమించుకోమని దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాకు చెందిన రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ కూడా అలాంటి నిర్ణయమే తీసుకున్నట్లు తెలుస్తోంది. వాల్‌మార్ట్ హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ మేరకు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. హెచ్-1బీ వీసా నియామక విధానాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఒకరు తెలిపినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. అయితే, కస్టమర్లకు ఉత్తమ సేవ అందించేందుకు, ప్రతిభావంతులను నియమించడంలో కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. కాగా, ప్రస్తుతం వాల్‌మార్ట్‌లో 2,390 హెచ్-1బీ వీసా హోల్డర్లు పని చేస్తున్నారు.




**లక్ష డాలర్ల ఫీజు వారికే!**

హెచ్1బీ వీసా దరఖాస్తు ఫీజును లక్ష డాలర్లకు(దాదాపు రూ. 88 లక్షలు) పెంచిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం నెలరోజుల తర్వాత ఫీజును ఎలా చెల్లించాలో, ఈ ఫీజు నుంచి ఎవరికి మినహాయింపు లభిస్తుందో వివరాలు వెల్లడించింది. అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) సోమవారం ఫీజు పేమెంట్ పోర్టల్‌ను ప్రవేశపెడుతూ ఫీజు చెల్లించినట్లు రసీదు సమర్పించిన దరఖాస్తుదారులు మాత్రమే తదుపరి అడుగులు వేయాలని, అయితే కొందరు స్టూడెంట్ వీసాదారులకు మాత్రం ఫీజు రాయితీ ఉంటుందని తెలిపింది. ఎఫ్-1 వీసాలపై ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు, ఎల్-1 వీసాలపై ఉన్న ప్రొఫెషనల్స్ తోసహా ప్రస్తుత వీసాదారులు హెచ్-1బీ హోదా కోసం దరఖాస్తు చేసినపుడు లక్ష డాలర్లను చెల్లించవలసిన అవసరం లేదని యూఎస్‌సీఐఎస్ వెల్లడించింది. అమెరికా వెలుపల ఉన్న వ్యక్తులు దాఖలు చేసే దరఖాస్తులకు మాత్రం కొత్త ఫీజు వర్తిస్తుందనిగ్రీన్ అండ్ స్పీగెల్‌కు చెందిన డాన్ బెర్గర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పినట్లు ఫోర్బ్స్ తెలిపింది. అమెరికాను వీడి ఉండి ప్రస్తుత హెచ్-1బీ వీసాపై దేశంలోకి తిరిగి ప్రవేశించడం కోసం మళ్లీ దరఖాస్తు చేసుకునే వారికి కొత్త ఫీజు వర్తిస్తుందని యూఎస్‌సీఐఎస్ తెలిపింది. హోదా మార్పు లేదా స్టే పొడిగింపునకు దరఖాస్తుదారు అర్హుడు కాదని తాము నిర్ధారిస్తే కంపెనీ యజమాని ఫీజును చెల్లించాల్సిన అవసరం ఉంటుందని యూఎస్‌సీఐఎస్ పేర్కొంది.

**అమెజాన్ టాప్..**


అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. ట్రంప్ చర్య భారతీయులపై తీవ్ర ప్రభావం పడనుంది.భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు ఎక్కువగా హెచ్-1బీ వీసాలతోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ వీసాలతోనే భారతీయుల్ని నియమించుకుంటున్నాయి. ఇందులో అమెజాన్ సంస్థ టాప్‌లో ఉంది. ఆ తర్వాత టాటా కన్సల్టెన్సీ రెండోస్థానంలో నిలిచింది. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ నాటికి అమెజాన్ దాదాపు 10,044 హెచ్-1బీ వీసాలను ఉపయోగించింది. ఆ తర్వాత టీసీఎస్ 5,505, మైక్రోసాఫ్ట్ (5,189), మెటా (5,123), యాపిల్ (4,202), గూగుల్ (4,181), డెలాయిట్ (2,353), ఇన్ఫోసిస్ (2,004), విప్రో (1,523), టెక్ మహీంద్రా అమెరికాస్ (951), ఒరాకిల్ (2,092), అమెజాన్ వెబ్ సర్వీసెస్ (2,347), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ (2,493), వాల్‌మార్ట్ అసోసియేట్స్ (2,390) హెచ్-1బీ వీసాలను దక్కించుకున్నాయి. ఇవే కాకుండా అమెరికాకు చెందిన పలు కంపెనీలు కూడా హెచ్-1బీ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. వాటిపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది.

**హెచ్-1బీ ఉద్యోగులను నియమించుకోం : టీసీఎస్**

టీసీఎస్ అమెరికాలో తమ ఉద్యోగుల నియామక వ్యూహంపై ఇటీవలే స్పష్టతను ఇచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్-1బీ వీసాదారులను అక్కడ ఉద్యోగులుగా నియమించుకోమని ఆ కంపెనీ సీఈవో కృతివాసన్ తెలిపారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం స్థానిక ప్రతిభావంతుల నియామకంపై టీసీఎస్ దృష్టి పెడుతుంది. ప్రస్తుతం అమెరికాలోని సుమారు 33 వేల టీసీఎస్ ఉద్యోగుల్లో సుమారు 11 వేల మంది హెచ్-1బీ వీసాదారులు ఉన్నారు. హెచ్-1బీ వీసా కలిగిన ఉద్యోగులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలనుకుంటున్నట్టు కృతివాసన్ తెలిపారు. ఉద్యోగుల కోసం ఎల్-1వీసాల సదుపాయం ఉన్నప్పటికీ అవి హెచ్-1బీని పూర్తిగా భర్తీ చేయలేవని ఆయన చెప్పారు.

# ఇండియన్ రూపీకి రిజర్వ్ బ్యాంక్ అండ..

అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది. జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది. దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ద్వంద్వ వ్యూహం రూపాయిని బలోపేతం చేయడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.




# త్వరలో భారత్‌కు మెహుల్ చోక్సీ

## అప్పగింత విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన బెల్జియం కోర్టు..!

పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని భారత్‌ను తీసుకువచ్చేందుకు మార్గం సుగమమైంది. చోక్సీని భారత్‌కు అప్పగించే విషయంలో బెల్జియం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, బెల్జియన్ చట్టాల ప్రకారం చోక్సీని భారత్‌కు అప్పగించడంలో ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లోని ఒక కోర్టు తన తీర్పులో చోక్సీ నేరాలు భారత శిక్షాస్మృతి లోని సెక్షన్లు 120-%దీ, 201, 409, 420, 477-ూ% కింద చట్టం ప్రకారం శిక్షార్హమైనవని తెలిపింది. చోక్సీపై మోసం, దుర్వినియోగం, ఫోర్జరీ అభియోగాలు బెల్జియన్ చట్టం ప్రకారం కూడా శిక్షార్హమైనవని కోర్టు స్పష్టం చేసింది. ఛోక్సీ బెల్జియం పౌరుడు కాదని గుర్తుచేసింది. నేరాలు 2016 డిసెంబర్ 31.. ఒకటి జనవరి 2019 మధ్య భారత్‌లో జరిగాయని.. బెల్జియన్ చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్ కాలపరిమితికి లోబడి ఉండదని తీర్పు స్పష్టం చేసింది. అయితే, భారత్ ఆదేశాలకు తనను ఆంటిగ్వా నుంచి కిడ్నాప్ చేశారంటూ చోక్సీ చేసిన వాదలను కోర్టు తోసిపుచ్చింది. ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవంటూ కొట్టిపడేసింది. చోక్సీ అప్పగింత అనంతరం అతడిని ఉంచే జైలుకు సంబంధించి భారత ప్రభుత్వం అందించిన వివరాలను ఈ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన చోక్సీ, మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. చోక్సీ ఆంటిగ్వా బార్బుడాకు పారిపోగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఉంటున్నాడు. ఇటీవల అంట్వర్ప్‌లోని కోర్టు చోక్సీని భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపింది. భారత్‌కు చోక్సీని అప్పగిస్తే ఆయనను ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నెంబర్ 12లో ఉంచుతామని అధికారులు కోర్టుకు హామీ ఇచ్చారు. బ్యారక్ దాదాపు 46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుందని.. రెండు సెల్‌లు, ప్రైవేట్ టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయని.. వైద్య సహాయం ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, తాను అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నానని.. సరైన చికిత్స అందదని చోక్సీ చేసిన వాదనలు కోర్టు తోసిపుచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.13వేలకోట్లకు పైగా మోసం చేసి చోక్సీ, నీరవ్ మోదీ దేశం విడిచి పరారయ్యారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయనను భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ విజ్ఞప్తి మేరకు బెల్జియం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భారత్ ఆంట్వెర్ప్ కోర్టులో భారత్‌కు అప్పగించాలని పిటిషన్ వేసింది. ఆ తర్వాత చోక్సీ పలుసార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేయగా కోర్టు తిరస్కరిస్తూ వచ్చింది. హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ గతంలో చోక్సీ నిర్బంధం, ఆరోగ్య సంరక్షణ విషయంలో బెల్జియంకు పలు హామీలు ఇచ్చింది.



## మహిళలకు శాశ్వత ఉద్యోగం



**పట్నా:** బిహార్‌లో వచ్చేనెల(నవంబర్)లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నేతల ప్రచార పర్వం కొనసాగుతోంది. తాజాగా రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) నేత తేజస్వీ యాదవ్ రాష్ట్రంలోని మహిళలకు భారీ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 'జీవికా దీదీ'లకు ఉద్యోగం పర్మినెంట్ చేయడంతోపాటు, నెలకు రూ.30 వేల జీతం అందిస్తామన్నారు. ప్రస్తుతం ఎన్‌డీఏ ప్రభుత్వం చేపడుతున్న 'జీవికా దీదీ' పథకంలోని లోపాలను చక్కదిద్ది, మహిళలకు అండగా ఉంటామని తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. ఆర్‌జేడీ నేత నేత తేజస్వీ యాదవ్ తన ఎన్నికల ప్రచారంలో 'జీవికా దీదీ'లపై హామీల వర్షం కురిపించారు. బిహార్‌లో తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే 'జీవికా దీదీ'లకు రూ. 30 వేల జీతంతోపాటు వారు తీసుకున్న రుణాలపై వడ్డీని మాఫీ చేస్తామని, బీమా కవరేజీని అందిస్తామని హామీనిచ్చారు. ఎన్‌డీఏ ప్రభుత్వ చేపట్టిన 'జీవికా దీదీ' పథకం తీరుతెన్నులపై తేజస్వీ పలు విమర్శలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో 'జీవికా దీదీ'లకు అన్యాయం జరుగుతున్నదనే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఈ పథకంలోని మహిళలను పర్మినెంట్ చేయాలని, వారికి ప్రభుత్వ ఉద్యోగుల హోదా కల్పించాలని తాము నిర్ణయించామని తేజస్వీ పేర్కొన్నారు. వారి జీతం కూడా నెలకు రూ. 30 వేలకు పెంచుతామని, ఇది సాధారణ ప్రకటన కాదని అన్నారు. జీవికా దీదీల దీర్ఘకాల డిమాండ్ సాకారం చేయనున్నామని తేజస్వి యాదవ్ పట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. జీవికా దీదీల ప్రస్తుత రుణాలపై వడ్డీని మాఫీ చేస్తామని, రాబోయే రెండేళ్లకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. దీనికితోడు ప్రతి జీవికా దీదీకి నెలకు రూ. రెండువేల అదనపు భత్యం, రూ. ఐదు లక్షల బీమా కవరేజ్ అందిస్తామన్నారు. కాగా 'జీవికా దీదీ' పథకం ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కీలకాంశంగా మారింది.

## 'మా నాన్న తర్వాతి సీఎం



**బెంగళూరు:** కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కుమారుడు ఎమ్మెల్సీ యతీంద్ర సిద్ధరామయ్య బాంబు పేల్చారు. మా నాన్న కెరీర్ ముగిసింది. ఇక కర్ణాటక కాంగ్రెస్‌ను ముందుండి నడిపించే శక్తిసామర్థ్యాలు, ముఖ్యమంత్రి అయ్యే అర్హత ఆ రాష్ట్ర ప్రజా పనుల వ్యవహారాల శాఖ మంత్రి (పీడబ్ల్యూడీ) సతీష్ జార్కిహొళికే ఉన్నాయని వ్యాఖ్యానించారు. బెళగావి జిల్లాలోని రాయ్‌బాగ్ తాలూకా కప్పలగుడ్డి గ్రామంలో మహాకవి కనకదాసు విగ్రహ ఆవిష్కరణలో యతీంద్ర సిద్ధరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా యతీంద్ర తన తండ్రి, సీఎం సిద్ధరామయ్య రాజకీయ భవిష్యత్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నా తండ్రి తన రాజకీయ జీవితంలో చివరి దశలో ఉన్నారు. ఈ దశలో, ఆయనకు బలమైన భావజాలం, ప్రగతిశీల మనస్తత్వం కలిగిన నాయకుడు అవసరం. అలాంటి నాయకుడికి సిద్ధరామయ్య మార్గదర్శకుడిగా ఉంటారు. ఆ నాయకుడే మంత్రి సతీష్ జార్కిహొళి. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నిలబెట్టి, పార్టీని సమర్థవంతంగా నడిపించగల వ్యక్తి. అటువంటి సైద్ధాంతిక విశ్వాసం ఉన్న నాయకుడిని గుర్తించడం చాలా అరుదు' అని నేను గట్టిగా నమ్ముతున్నాను. సతీష్ సీఎంగా బాధ్యతలు చేపట్టాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు.

**హీటెక్కిస్తున్న యతీంద్ర సిద్ధరామయ్య కామెంట్స్!**

కర్ణాటక కాంగ్రెస్‌లో అంతర్గత రాజకీయాలు మళ్లీ వేడెక్కుతున్నాయి. రాజకీయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. యతీంద్ర సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు వ్యూహాత్మకంగా ఉన్నాయని భావిస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో రెండు ప్రధాన వర్గాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకటి సీఎం సిద్ధరామయ్య వర్గం, మరొకటి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వర్గం. గత కొన్ని నెలలుగా 'కర్ణాటక సీఎం మార్పు' అనే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పార్టీ అంతర్గత ఒప్పందం ప్రకారం, సిద్ధరామయ్య పదవీ కాలం ముగిసిన తర్వాత డీకే శివకుమార్ ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించనున్నారనే వార్తలు చక్కెర్లు కొడుతున్నాయి. అయితే, డీకే శివకుమార్ ఈ ఊహాగానాలను ఖండిస్తూ..'నాకేం అంత తొందర లేదు' అంటూ స్పందించారు. ఇలాంటి పరిస్థితుల్లో యతీంద్ర చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఆయన తన తండ్రి తర్వాత సీఎం పదవికి సతీష్ జార్కిహొళి మాత్రమే అర్హుడు అంటూ కామెంట్లు చేశారు. డీకే శివకుమార్ వర్గాన్ని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్న వాయు కాలుష్యం

**న్యూ ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. దీపావళి అనంతరం గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం దీపావళి అనంతరం రెండు రోజుల తర్వాత బుధవారం ఉదయం ఢిల్లీలో వాయు కాలుష్యం అధ్వాన స్థితికి చేరింది. ఏకంగా ఏక్యూఐ లెవెల్స్ 345గా నమోదయ్యాయి. ఉదయం 6:15 గంటల సమయంలో అశోక్ విహార్, బవానా, దిల్షాద్ గార్డెన్ ప్రాంతాల్లో ఏక్యూఐ 380గా నమోదైంది. డీటీయూ, ఎయిర్‌పోర్ట్, లోధి రోడ్డు సహా ఇతర ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ 300 కంటే ఎక్కువగానే నమోదైంది. మరోవైపు రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగ కమ్మేసింది. దీంతో విజిబిలిటీ కూడా పడిపోయింది. ముందు వెళ్తున్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితి. ఫలితంగా రాజధాని వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.సుప్రీంకోర్టు విధించిన మూడు గంటల పరిమితిని ఉల్లంఘించి చాలా మంది ప్రజలు టపాసులు కాల్చడంతో మంగళవారం ఢిల్లీలోని రెడ్ జోన్‌లో వాయు నాణ్యత చాలా తక్కువ (వెరీ పూర్) స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి బులెటిన్ ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటలకు వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 352 పాయింట్లుగా నమోదైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితి కంటే ఇది 15 రెట్లు ఎక్కువ. ఈ నెల 20న ఏక్యూఐ 345 పాయింట్లుగా నమోదైంది.ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఒఖిఎ) 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, ఒఖిఎ 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక ఒఖిఎ 200-300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, ఒఖిఎ 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, ఒఖిఎ 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు.

# గేమేనాయక్ తాండ లో సుఖప్రసవాల మీద అవగాహన కార్యక్రమం

తనకల్లు , రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):

తనకల్లు మండలం కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధియందలి గేమే నాయక్ తాండ స్కూల్ నందు సురక్షితమైనటువంటి సుఖ ప్రసవాలు మీద ప్రజలకు మరియు గర్భవతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి వైద్య ఆరోగ్య సిబ్బంది మండల ఆరోగ్య విస్తరణ అధికారి వెంకట రమణ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ నందు ఏ స్త్రీ జన్మనిస్తూ మరణించకూడదు , ఏ శిశువు మరణించడానికి జన్మించకూడదు అనే నినాదంతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నా గర్భవతులుగా నమోదు చేసుకున్నటువంటి ప్రతి ఒక్కరు ఆసుపత్రుల యందు కచ్చితంగా ప్రసవం కావాలని తెలియజేశారు. ఆసుపత్రి యందు ప్రసవించడం వలన తల్లి మరియు బిడ్డ క్షేమంగా ఉంటారు మరియు వారికి కావాల్సిన అత్యవసర సేవలు అందించి వారిని పూర్తి సంరక్షకులుగా పరిచర్యలు అందించడం జరుగుతుందని, సరైన సమయంలో ఆరోగ్య పరీక్షలు మరియు వైద్య చికిత్సను అందించడం జరుగుతుందని తద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని తెలియజేశారు. ప్రస్తుతము గర్భవతులకు సంబంధించి అనేక సేవలు ఉచితంగా అందుబాటులో కలవు .వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని సంరక్షణ మరియు



సుఖ ప్రసవాలు జరిగేటట్లు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు సర్పంచ్ కాంతమ్మ వైద్య ఆరోగ్య సిబ్బంది, సూపర్ వైజర్స్ వెంకటరమణ, సూర్యనారాయణ రెడ్డి శాంతమ్మ, హెల్త్ అసిస్టెంట్లు ముసలరెడ్డి మోహన్ రెడ్డి ఏఎన్ఎం కవిత,ఎం ఎల్ హెచ్ పి గణేష్ అంగనవాడి సి.డి.పి.వో. వెంకట లక్ష్మమ్మ అంగన్వాడి సూపర్వైజర్లు లక్ష్మీదేవి, జయమ్మ ,అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, గర్భవతులు ,బాలింతలు కిషోర్ బాలికలు,గ్రామ ప్రజలు,అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పుట్టినరోజు సందర్భంగా...చీరాల ప్రభుత్వ వైద్యశాలలో అన్నదానం





చీరాల, (శుభోదయం న్యూస్):

బాపట్ల జిల్లా చీరాల ప్రభుత్వ వైద్యశాలలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పుట్టినరోజు సందర్భంగా చీరాల పట్టణ బిజెపి వారి ఆధ్వర్యంలో డాక్టర్ తాడివలస దేవరాజు మరియు చైతన్య నిత్య అన్నదానం వారి సహకారంతో రోగులకు అన్నదానం చేసిన చీరాల బీజేపీ నాయకులు. బండారుపల్లి హేమంత్ కుమార్,మువ్వల వెంకటరమణ, మాట్లాడుతూ అమిత్ షా హెూం మంత్రి అయిన తర్వాత దేశంలో శాంతి భద్రతలు మెరుగు పడింది అని మరియు తీవ్రవాద మరియు నక్సలైట్ దాడులు తగ్గాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ శంకరా శెట్టి నాగేశ్వరరావు , జిల్లా యువ మోర్చా అధక్ష్యులు నాశన మణికుమార్, తాడివలస దేవ రాజు,బక్కా మనోహర్ రెడ్డి, మేడికొండ భరణి రావు, అవ్వరు హను ప్రసాద్, కాకుమాను సుబ్బా రావు, పోతుల ప్రకాష్, తడవర్తి రఘు, మున్నెం శ్రీనివాస్ రెడ్డి, దామిశెట్టి శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సోషల్ మీడియాలో ఫేస్బుక్లో ఇంస్టాగ్రామ్లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలి






బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):

చీరాల వన్ టౌన్ సీఐ సుబ్బారావు, బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డి.ఎస్.పి మోయిన్ సూచనలతో చీరాల పట్టణంలోని ఎన్ ఆర్ పి యం స్కూల్ విద్యార్థులతో బుధువారం విద్యార్థిని విద్యార్థుల కోసం చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం వారు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ యొక్క కార్యక్రమాన్ని వన్ టౌన్ సిఐ తో కలిసి చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై ఏ.హరి బాబు, కానిస్టేబుల్ కే.సుబ్బారావు , పిసి,సునీత మరియు ధనలక్ష్మి నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ మరియు శక్తి బృందం ఎస్సై ఏ. హరిబాబు శక్తి యాప్ గురించి వివరిస్తూ ఈ యొక్క యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యొక్క యాప్ ఉపయోగపడుతుందని వివరించడం జరిగింది, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు మీరు చదువుకునే పాఠశాల గురువులకు చెప్పాలని, రోజురోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియా లో ఫేస్బుక్లో ఇంస్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని చెప్తూనే హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112 మీకు సమస్య వచ్చినప్పుడు ఈ నంబర్లకు కాల్ చేసిన ఎడల వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ , మరియు శక్తిటీం ఎస్ ఐ. ఎ.హరి బాబు, పిసి కే. సుబ్బారావు , స్కూలు హెడ్మాస్టర్ సాల్మన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శివాజీ కళాశాలలో విద్యార్థుల బిఎస్ఎన్ఎల్ పరిశీలన యాత్ర

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):

జంగారెడ్డిగూడెం స్థానిక చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. ప్రసాద్ బాబు, అధ్యక్షతన భౌతిక శాస్త్ర అధ్యాపకులు మరియు విద్యార్థులు స్థానిక బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ నందు క్షేత్ర పర్యటన గావించడం జరిగింది. ఈ క్షేత్ర పర్యటన లో విద్యార్థులు కమ్యూనికేషన్ సిస్టమ్స్, సిగ్నల్ ట్రాన్స్మిషన్, ఫైబర్ ఆప్టిక్ టెక్నాలజీ వంటి అంశాలను ప్రత్యక్షంగా చూశారు. దీనితోపాటు 2%స్త్ర 3స్త్ర 4స్త్ర% డేటా ల గురించి డేటా అప్డేట్ అవ్వటం వల్ల మనకు కలిగే ప్రయోజనాలను గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్,మాట్లాడుతూ ఇది క్లాస్రూమ్లో నేర్చుకున్న సిద్ధాంత జ్ఞానాన్ని వాస్తవ జీవితానికి అనుసంధానం చేస్తుందని ఈ ఫీల్డ్ విజిట్ ద్వారా విద్యార్థులకు పరిశ్రమలో పనిచేసే విధానం, క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యాలపై అవగాహన వస్తుందని అన్నారు. కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు టి. వి.రాంబాబు, మాట్లాడుతూ ఫీల్డ్ విజిట్లో చూసిన అంశాల ఆధారంగా విద్యార్థులు ఫిజిక్స్ నెట్వర్క్ సిస్టమ్స్, ఎక్స్చేంజ్ సెంటర్స్, సిగ్నల్ రౌటింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఫైబర్ ఆప్టికల్ కేబుల్స్ ఎలా పనిచేస్తాయో విద్యార్థులు తెలుసుకోగలిగారని పుస్తక జ్ఞానంతో పాటు ఆచరణాత్మకమైన జ్ఞానం కోసమే విద్యార్థులను క్షేత్ర పర్యటనకు తీసుకువెళ్లామని అన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు జె.రాజా శ్రీకాంత్, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కళాశాల భౌతిక శాస్త్ర విభాగ విద్యార్థులు పాల్గొన్నారు.




## డేటా సెంటర్లకు ఏపీలో అపారమైన అవకాశాలు

-మొదటిపేజీ తరువాయి

కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబిలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ కంపెనీల వివరాలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనువుగా ఉంటుందనే అంశాలపై వారితో చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీలో వనరులు, అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. గూగుల్ సంస్థ విశాఖలో అతిపెద్ద డేటా ఏఐ హబ్ 15 బిలియన్ డాలర్లతో పెట్టుబడులు పెడుతోందని సీఎం వారికి వివరించారు. ఏపీకి 1054 కిలోమీటర్ల పొడవైన సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, హార్బర్లను అభివద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు సీఎం వివరించారు. యూఏఈ దేశాల సావరీన్ ఫండ్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపైనా వారితో ముఖ్యమంత్రి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా దుబాయ్ సహా వివిధ దేశాల కంపెనీలకు వివరించాలని ఎంబసీ ప్రతినిధులకు సీఎం సూచించారు. యూఏఈ %-%ఏపీ పారిశ్రామిక బంధం ధఢంగా ఉండేలా చూడాలని సూచించారు. ఇప్పటికే భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి యూఏఈ దేశాలకు చెందిన వివిధ సంస్థలు ముందుకు వచ్చిన నేపథ్యంలో ఏపీలో ఉన్న అవకాశాలను ఆయా దేశాల్లోని కంపెనీలకు వివరించాలని చెప్పారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అనుమతులు ఇస్తోందని అన్నారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో సీఐఐతో కలిసి భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నామని... యూఏఈలోని వివిధ సంస్థలను ఆ సదస్సుకు ఆహ్వానిస్తున్నామని దుబాయిలోని భారత ఎంబసీ ప్రతినిధులకు సీఎం తెలిపారు. ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో చాలా మార్పులు వచ్చాయని.. భారత్ ను పెద్ద ఎత్తున ఆయన ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు పెరగడానికి ప్రధాని చేస్తున్న కృషే కారణమని ముఖ్యమంత్రి తెలిపారు. ట్రేడ్ అండ్ టెక్నాలజీ రంగంలో భారత్ దేశానికి యూఏఈ భాగస్వామిగా ఉందని దుబాయ్లోని కాన్సులేట్ జనరల్ సతీష్ కుమార్ శివన్ వివరించారు. ఇరుదేశాల పరస్పర పెట్టుబడులతో బంధం మరింత బలపడిందని సీఎంకు వివరించారు. మూడేళ్లలో 50 శాతం మేర ఇరుదేశాల మధ్య వాణిజ్యం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం యూఏఈ టెక్నాలజీ రంగంపై ఎక్కువగా వ్యయం చేస్తోందని భారత్ నుంచి వచ్చే నిపుణులకు భారీ ఎత్తున అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. ప్రస్తుతం యూఏఈ నాన్ ఆయిల్ ఎకానమీ వైపుగా దష్టి పెట్టిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై యూఏఈ 2017లోనే ఓ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిందని సీఎంకు సతీష్ కుమార్ శివన్ తెలిపారు. మరోవైపు యూఏఈలో 23 బిలియన్ డాలర్ల పెట్టుబడులు భారత్ పెట్టిందని ఇందులో 50 శాతం గత ముడేళ్లలో వచ్చినవేనని యూఏఈలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ ఏ.అమర్నాథ్ తెలిపారు. భారత్ లోని విద్య వైద్య రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈ ఆసక్తి చూపుతోందని వివరించారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ పార్క్ లోనూ యూఏఈ నుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అమర్నాథ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సీఎంకు సాదర స్వాగతం

దుబాయ్లోని అంతర్జాతీయ స్థాయి సంస్థలకు అవసరమైన టెక్నాలజీ నిపుణులను అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. యూఏఈలో తెలుగువాళు ఉన్నారని...వారికి అవసరమైన సహకారాన్ని అందించాలని ఎంబసీ ప్రతినిధులను సీఎం చంద్రబాబు కోరారు. దుబాయ్ లో తన పర్యటన చివరి రోజున తెలుగు డయాస్పోరా కార్యక్రమం నిర్వహించనున్నట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. అంతకు ముందు హైదరాబాద్ నుంచి దుబాయ్ కు చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు స్థానిక తెలుగు ప్రజలు విమానాశ్రయానికి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు.

## ఆక్వా రంగ అభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి అభినందనీయం

-మొదటిపేజీ తరువాయి

ఏపీ ఆక్వా రైతుల అభివద్ధి దిశగా ఆలోచించిన మంత్రి లోకేష్ నిబద్ధతను ఆయన అభినందించారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, నిల్వ సామర్థ్యం, ప్రాసెసింగ్, కోల్డ్ చైన్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు. ఏపీ సీ ఫుడ్ బ్రాండ్కి అంతర్జాతీయ గుర్తింపు తేవాలన్న మంత్రి లోకేష్ సంకల్పం రాష్ట్రానికి గౌరవం తెస్తుందని అన్నారు. రాష్ట్రానికి 1,000 కిలో మీటర్ల విస్తీర్ణం గల సముద్రతీరం ఆక్వా పరిశ్రమకు బలమైన ఆధారమని, ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం చురుకుగా వ్యవహరిస్తోందని పేర్కొ న్నారు. నైపుణ్యాభివద్ధి, పరిశోధన, సాంకేతిక రంగాల్లో మంత్రి లోకేష్ చూపుతున్న ప్రగతి శీల ఆలోచనలను ప్రశంసిస్తూ, వెస్ట్రన్ సిడ్నీ వర్సిటీతో సంయుక్త పరిశోధన కార్యక్ర మాలకు తీసుకుంటున్న చర్యలు ఆహ్వానించదగినవని అన్నారు. రైతులకు స్మార్ట్ ఫార్మింగ్ టెక్నాలజీ అందించే చర్యలు ప్రశంసనీయం అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పెట్టుబడుల వర్షం కురుస్తోందని, ఆక్వా రంగం అభివద్ధి ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## మూడేళ్ల ముందు నుంచే ప్రచారం

-మొదటిపేజీ తరువాయి

2029 మేలో జరుగుతాయి. అప్పటివరకు పాలన చూసుకుంటూ నెట్టుకురావొచ్చు. కానీ నాలుగోసారి సీఎంగా బాబు ప్రమాణం చేసిన మరుసటి రోజు నుంచే..రేపటి కోసం ఫ్యూచర్ ప్లాన్ నడుస్తూనే ఉంది. రేపే ఎన్నికలు ఉన్నాయా అన్నట్లుగా..కార్యక్రమాలు.. కూటమి ప్రభుత్వ పాలన..సంక్షేమ పథకాలు..ఇలా అన్నీ బ్యాలెన్స్ చేస్తున్నారు. ఎక్కడికెళ్లినా కూటమికి వెన్నుదన్నుగా ఉండాలని ప్రజలను కోరుతున్నారు. మళ్లీ వైసీపీ వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఉదాహరణలతో మరీ చెబుతున్నారు. ఏ పథకం అయినా కార్యక్రమం అయినా జనం మధ్యనే చేస్తున్నారు.ఇక ఇప్పటికే సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్ అంటూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసింది కూటమి. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి సీఎం చంద్రబాబే గ్రౌండ్లోకి దిగేందుకు రెడీ అవుతున్నారు. నవంబర్ నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తాను అని బాబు ప్రకటించేశారు. ప్రజల దగ్గరికే వెళ్లి పథకాల అమలుపై ఆరా తీయాలని..అలా అయితే ఏవైనా లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అప్పటి దాకా ప్రజల మధ్యనే ఉండేలా ప్రణాళిక రచిస్తున్నారట.పబ్లిక్ పల్స్ను పట్టుకోవడంలో చంద్రబాబు మార్క్ వేరే. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ. పైగా గ్రౌండ్ లెవల్లో ఏం జరుగుతుందో..జనం ఒపీనియన్ ఏంటో ఎప్పటికప్పుడు రిపోర్టులు తెప్పించుకుని స్టడీ చేయడం బాబుకు ముందు నుంచి అలవాటుగా ఉందట. ఎప్పటికప్పుడు సర్వేలు కూడా చేయించుకుంటూనే ఉన్నారు. వీటన్నింటికీ మించి ఫస్ట్ రిపోర్టులాగా..క్షేత్రస్థాయిలో పర్యటిస్తే..జనాల ఒపీనియన్ తెలుసుకోవచ్చని అనుకుంటున్నారట. ఇక 2029 ఎన్నికల్లో కూడా మొన్నటి లాగే..అద్భుతమైన విజయం సాధించాలంటే ఏమి చేయాలనేదానిపై గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. విపక్షం ఇంకా ఫీల్డ్లోకి దిగకముందే ఓ అడుగు ముందుకేసి పబ్లిక్కు దగ్గర కావొచ్చని ప్లాన్ వేస్తున్నారట చంద్రబాబు.అటు వైసీపీ కూడా ఇన్ హౌజ్ మీటింగ్లో బిజీగా ఉంది. ఘోర పరాజయం..నేతల జంపింగ్లు..లీడర్ల అరెస్టులు..ఆ తర్వాత లిక్కర్ స్కామ్ కేసు..ఇలా వరుస ఇష్యూలతో స్ట్రగుల్స్ ఫేస్ చేసిన వైసీపీకి..ఈ మధ్యే ప్రభుత్వాన్ని కార్నర్ చేసేందుకు రెండు పెద్ద ఇష్యూస్ తగిలాయి. నకిలీ మద్యం వ్యవహారం.. మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై..స్ట్రాంగ్ వాయిస్ వినిపించి..ప్రొటెస్టులు, విమర్శలు..అలిగేషన్స్తో..కూటమి సర్కార్పై కాస్త గట్టిగానే వాయిస్ రేజ్ చేసి జనం దృష్టిని ఆకట్టుకోలిగింది.ఇలా ఎప్పటికప్పుడు ఇష్యూ బేస్డ్గా జనంలోకి వెళ్తూ..ఎన్నికల వ్యూహ రచనలో కూడా జగన్ బిజీగా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. మిర్చి, మామిడి రైతుల పక్షాన జగన్ పర్యటనలు చేసి చర్చకు తెరలేపారు. లేటెస్ట్గా మెడికల్ కాలేజీ అంశాన్ని వైసీపీ చాలా బలంగా జనాల్లోకి తీసుకెళ్లింది. వైసీపీ నేతల మెడికల్ కాలేజీల టూర్లతో పాటు..మాజీ సీఎం జగన్ నర్సీపట్నంలో పర్యటించిన మెడికల్ కాలేజీ పీపీపీ విధానంపై కూటమి సర్కార్ తీరును తప్పుబట్టారు.

# ఘనంగా కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బాలరాజు





**జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):**

కొమరం భీమ్ జయంతిని పురస్కరించుకొని జీలుగుమిల్లి మండల కేంద్రం లో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు చేతుల మీదుగా బుధవారంఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "జాతి స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప గిరిజన యోధుడు కొమరం భీమ్ అని, ఆయన త్యాగాలు స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన చూపిన మార్గంలో నేటి యువత నడవాలి" అని ఎమ్మెల్యే అన్నారు. నా జాతి బిడ్డలైన గిరిజనులు, పై చదువులు చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, తల్లి తండ్రులకు మంచి పేరు ప్రత్యేకతలు తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సర్పంచ్ చిర్రి జగదాంబ, జడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపిపి కోర్సా పోచమ్మ, ఎంపీటీసీలు సున్నం సురేష్, నాలి శ్రీనివాస్, సర్పంచ్ కోర్సా వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు పూనెం ఆదిత్య, కొమరం భీమ్ యూత్ చిర్రి శ్రీనివాస్, చిర్రి వెంకటేశ్వరరావు, పద్దం వెంకట కృష్ణ, తెల్లం హేమంత్ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రోన్ నిఘాతో అసాంఘిక చర్యలపై ఎస్ఐ జయ బాబు ప్రత్యేక పర్యవేక్షణ

**టి నర్సాపురం మండల, రిపోర్టర్ మంగరాజు**
**(శుభోదయం న్యూస్):**


ఏలూరు జిల్లా టి నరసాపురం మండలంలో ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ పోలవరం డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు యొక్క ఆదేశాలపై జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టీ నర్సాపురం ఎస్సై శ్రీ జయ బాబు భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం డ్రోన్ నిఘా కార్యక్రమాన్ని నిర్వహించారు.జిలుగుమిల్లి ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో టి.నరసాపురం ఎస్ఐ శ్రీ జయబాబు తమ సిబ్బందితో కలిసి డ్రోన్ ఆపరేషన్‌ను నిర్వహించారు.డ్రోన్ నిఘా యొక్క లక్ష్యాలు పోలీస్ శాఖ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని (డ్రోన్) ఉపయోగిస్తూ, కింది ముఖ్య ప్రాంతాలు మరియు సమస్యలపై నిఘా కొనసాగించింది. హైస్కూల్ మరియు కళాశాలల పరిసర ప్రాంతాల్లో ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిని, లేదా మహిళా విద్యార్థులకు ఇబ్బంది కలిగించే వారిని గుర్తించడం,ప్రధాన కేంద్రాలుగా భావించే అనుమానాస్పద ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే కూడళ్లలో మరియు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నాయేమోనని గమనించడం,ట్రాఫిక్ ప్రవాహాన్ని నియంత్రించడానికి అవసరమైన చర్యలపై సమాచారాన్ని



సేకరించడం ప్రజలకు అసౌకర్యం కలిగించేలా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి డ్రోన్ విజువల్స్‌ను ఉపయోగించారు.ఈ డ్రోన్ నిఘా కార్యక్రమం ద్వారా, ప్రజల భద్రతకు ఏలూరు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అసాంఘిక కార్యకలాపాలపై ఆధునిక సాంకేతికత ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

# ఘనంగా చెంచు చరణ్ సాయి జన్మదిన వేడుకలు



**అభయ క్షేత్రం, గిరిజన కాలనీలో అన్నదాన కార్యక్రమాలు**
**తొట్టంబేడు, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):**

తొట్టంబేడు మండల ఎంపీపీ ఉన్నం నిర్మలావాసుదేవ నాయుడు కుమారుడు చెంచు చరణ్ సాయి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా రేణిగుంట మండలం అభయ క్షేత్రంలో అనాథ పిల్లల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుపుకొని అనంతరం 200 మంది వికలాంగులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.అనంతరం తొట్టంబేడు మండలంలోని పొయ్య పంచాయతీ రామనాయుడు ఎస్టీ కాలనీ వాసులకు 150 మందికి భోజన ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కోకిల సుబ్రహ్మణ్యం తాడిపత్రి సర్పంచ్ నాగేంద్ర, శివ, నవీన్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నెమళ్ళూరు బుజ్జి**
**శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):**

శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో భారీ వర్షాల కారణంగా ప్రజలను అప్రమత్తం చెయ్యడానికి, వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడటానికి రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి తన యూనిట్ పరిదిలోని ఎన్టీఆర్ నగర్, పూసలవీధి, దేవరమిట్ట మరియు సాతానుపాళ్యెం నందు పర్యటించడం జరిగింది.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలలో వున్న ఇళ్ళలోకి వర్షపు నీరు రావటం జరిగింది. మున్సిపల్ అధికారులతో మాట్లాడి నీటిని బయటకు తోలారు.అలాగే వర్షాలకు దెబ్బతిన్న ఇళ్ళను సచివాలయ సిబ్బంది సహాయంతో పరిశీలించి వారికి ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే గారు అండగా వుంటారని భరోసా ఇచ్చారు.ఎన్టీఆర్ నగర్ కొండపైన పూరి గుడిసెలో నివాసం వుంటున్న నిరుపేద ఐన పసుపులేటి రమణమ్మ నివాసం వుంటున్న పూరి గుడిసె భారీ వర్షాల కారణంగా ధ్వంసం అయ్యింది.తెలుగుదేశం పార్టీ నాయకులు నెమళ్ళూరు బుజ్జి, శివకుమార్,సచివాలయ విఆర్ఒ రేవతి, ఋతురాణి వెళ్లి పరిశీలించి ఎమ్మెల్యే గారి చొరవతో ప్రభుత్వం తరపున ఆదుకొనే విధంగా ప్రయత్నిస్తామని వారికి ధైర్యం చెప్పి వారిని వర్షం పూర్తిగా తగ్గేవరకు పునరావాస కేంద్రానికి పంపడం జరిగింది.



## నరసనాయుడు పల్లిలో డ్రైనేజ్ కి విముక్తి

**వెంకటగిరి నియోజకవర్గం, ఇంచార్జ్ విసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):**




తిరుపతి జిల్లా డక్కిలి మండలం నరసనాయుడు పల్లి గ్రామంలో వర్షపాతం వల్ల ఇళ్లల్లోకి నీరు చేరడంతో డక్కిలి మండల తాసిల్దార్ ఎం శ్రీనివాసులు మరియు ఎంపీడీవో క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించగా అక్కడున్న పరిస్థితి నీటిని మునక ఎక్కువగా ఉందని గమనించి వాటిని వెలుపులకు పంపించేందుకు జెసిపి ని పెట్టి డ్రైనేజ్ కాలవను పూడిక తీపిచ్చి ఇళ్లలో ఉండే వాటర్ ను బయటకు పంపి ప్రయత్నం చేశారు. డ్రైనేజ్ ని క్లీన్ చేపించినందుకు గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ డ్రైనేజ్ సమస్యని మరింత మరమ్మత్తులు చేసి భవిష్యత్తులో ఎటువంటి ఆటంకాలు లేకుండా చేస్తామని. గ్రామస్తులుకు తెలియజేశారు. ఈ కార్యక్రమాని కి డక్కిలి ఎస్ఐ శివశంకర్ వీఆర్వో నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమిలో మొక్కలు నాటిన చిన్నారులు.

**తనకల్లు , రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):**



తనకల్లు మండలం తనకల్లు గ్రామ పొలం సర్వే. నేం.793 ప్రభుత్వ భూమినీ వేరే వారు ఆక్రమించారు. ఆ విధంగా ఆక్రమించిన ప్రదేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కదిరి స్కూల్ పిల్లల తో కలసి మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ గారు.ఎంపిడిఓ, స్టేషన్ హౌస్ అధికారి. మండల విద్యాధికారి మండల సర్వేయర్ మరియు మండల రెవిన్యూ ఇన్ స్పెక్టర్ హాజరైనారు.

## సిజి ప్రాజెక్టును సందర్శించిన ఆర్డీవో

**తనకల్లు , రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):**



తనకల్లు మండలంలోని సిజి ప్రాజెక్టును బుధవారం కదిరి ఆర్డిఓ సందర్శించారు. నీటిమట్టం ఎలా ఉంది పరిశీలించి గేట్లు ఎత్తాలని అధికారులకు సూచించారు. సిజి ప్రాజెక్టు గేట్లు ఎత్తితే దాని కింద ఉన్న వంద ఎకరాల సాగుభూమి లో రైతులు వరి పంటను వేసుకుంటారు. ఆయన వెంట తనకల్లు తహసిల్దార్ షాబుద్దీన్ ఉన్నారు.

## శ్రీలక్ష్మి తులసి ఆగ్రో పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**- ఎమ్మెల్యే**

**జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):**





నిత్యం కాలుష్య జలాలు విడుదల చేస్తూ పంట పొలాలకు నాశనం చేస్తున్న అశ్వారావుపేటకు చెందిన శ్రీ లక్ష్మీ తులసి ఆగ్రో ప్రైవేట్ పేపర్ లిమిటెడ్ పై చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ వెంకటేశ్వరరావును పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు. బుధవారం జీలుగుమిల్లిలో అశ్వారావుపేట వాగు నుండి వస్తున్న కలుషితమైన జలాలను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఈ ఈ వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ పేపర్ శ్రీ లక్ష్మీ తులసి ఆగ్రో పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి వస్తున్న కాలుష్య జలాల వల్ల గ్రామంలో తూము చెరువు పూర్తిగా కాలుష్యం అయిపోయిందన్నారు. దీంతో చెరువు ఆయకట్టు కింద ఉన్న రైతులు భూమి నిస్సారమై, పంటలు సరిగా పడటం లేదని తమకు అనేకమంది రైతులు ఫిర్యాదు చేశారన్నారు. పేపర్ బోర్డు నుండి వచ్చే కాలుష్య జలాలు నియంత్రణకు నోటీస్ పంపించాలని ఈ ఈ వెంకటేశ్వరరావును ఆదేశించారు. ఈయన వెంట కాలుష్య నియంత్రణ మండలి ఏ ఈ రమేష్ ఉన్నారు.

# విద్యుత్ కార్మికులకు నాలుగు డిఏ బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి సాకే నాగరాజు

గుంతకల్లు ప్రతినిధి పల్లెరామాంజనేయులు
(శుభోదయం న్యూస్):

ప్రభుత్వం విద్యుత్ కార్మికులకు నాలుగు నెలల డి ఎ బకాయిలను వెంటనే చెల్లించాలని సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలతో చర్చలు జరిపి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం ఊరించి చివరకు ఊసూరనిపించింది. ఉద్యోగులకు దీపావళి బొనాంజా అంటూ హడావుడి చేసింది. కానీ కనీసం ఇవ్వాల్సిన డిఎ బకాయిలు, ఇతర బకాయిలు ఇవ్వకుండానే కేవలం ఒక డిఎ తోనే సరిపుచ్చడం సరైంది కాదు. రాష్ట్ర ప్రభుత్వం 2025 జూల్కై నాటికి ఇవ్వాల్సిన 4 డిఎ బకాయిలు ఉద్యోగులకు చెల్లించాలని సిఐటియు పట్టణ కమిటీ కోరుతున్నది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మిక, ఉద్యోగ వర్గాలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తోంది.ఈ విధానాలను విడనాడాలని సిఐటియు కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఉద్యోగులకు దాదాపుగా 32వేల కోట్ల రూపాయాలు బకాయిలున్నాయి. 4 విడతల సరెండర్ లీవుల బకాయిలున్నాయి. వీటిలో పోలీసులకు చెందిన బకాయిలే దాదాపు 835 కోట్ల రూపాయలున్నాయి. వీటిని చెల్లించకుండా కేవలం పోలీసులకు మాత్రమే 105 కోట్ల రూపాయల మేరకే బకాయిలను 2 విడతలుగా చెల్లిస్తామని నిన్నటి చర్చల్లో తెలిపారు. మిగిలిన వాటిపై హామీలతో



సరిపుచ్చారు. ఒక విడత డిఎ ఇవ్వడం వలన నెలకు 165 కోట్ల రూపాయలు భారం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం సెలవిచ్చింది. కానీ ఈ డిఎ గత సంవత్సరం జనవరి నుండి ఇవ్వాల్సి ఉంది. అంటే దాదాపు 19 నెలల తర్వాత ఇప్పుడు చెల్లిస్తామని చెబుతూ దీనివల్ల భారం పడుతుందనడం సరైంది కాదు. ఇప్పటికైనా మిగిలిన 3 విడతల డిఎ బకాయిలు, ఇతర బకాయిలను వెంటనే చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అధికారంలోకి వచ్చిన వెంటనే పిఆర్సీ ఇస్తామని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచుతామని, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, సిపిఎస్ రద్దు చేస్తామన్న హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని సిఐటియు పట్టణ కమిటీ డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు విద్యుత్ కార్మిక నాయకులు ఎస్కేయం భాష సిఐటియు పట్టణ అధ్యక్షులు జగదీష్, విద్యుత్ కార్మికులు. వనూరప్ప నాగరాజు అనిల్,రాజు, బొగేశ్,బసప్ప.. తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక ను వేదించిన ముగ్గురు పై పోక్సో కేసు నమోదు

నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు
(శుభోదయం న్యూస్):



సైదాపురం గ్రామంలోని ఒక మైనర్ బాలికను తరచుగా వేధిస్తూ ప్రేమించమని వెంటపడి వేధిస్తూ బెదిరిస్తున్న ముగ్గురు యువకులు అర్ధరాత్రి బాలిక ఇంటికి వెళ్లి బాలిక తల్లి ని తండ్రిని కొట్టి గాయపరిచి ఇంటిలోని వస్తువులను పగులగొట్టి భయభ్రాంతులు చేసి బాలికను మాతో పంపకపోతే చంపుతానని బెదిరించి బాలికను వేధించి బలవంతంగా తీసుకు వెళ్లడానికి ప్రయత్నించి నారు. చుట్టుప్రక్కల వారు రావడంతో పరారైనారు. వారిపై బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై కాంతి కుమార్ బుధవారం రోజు ముద్దాయిలైన నన్నెం ప్రేమ్ రాజును, చింత సాయి నివాసను మరియు గానుగపెంట శరత్ కుమార్ లను అరెస్టు చేసి వారిపై పోక్సో చట్టం మేరకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినారు.

## కసాపురంలో హనుమత్ మండల దీక్షల ప్రారంభం

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు
(శుభోదయం న్యూస్):



కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమత్ మండల దీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి వందలాది మంది మాలాదరణ ధరించారు కార్తీక మాసం పురస్కరించుకొని హనుమంతు మాలాలు ప్రారంభమయ్యాయి

## జల జీవన్ మిషన్ బోరుబావికి చింతలపూడి ఎమ్మెల్యే శంకుస్థాపన

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం మండలం పుట్ల గట్లగూడెంలో 11.92 లక్షలతో జల జీవన్ మిషన్ నూతన మంచినీటి బోరుబావి మోటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు జనసేన నాయకులు పోల్నాటీ బాబ్జి, దాసరి చంద్రశేషు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కారంపూడి మండల పరిషత్ అవిశ్వాసంపై నెగ్గిన కూటమి ప్రభుత్వం

**11 మంది ఎంపీటీసీలు హాజరు**

కారంపూడి , ఆర్కే జర్నలిస్ట్
(శుభోదయం న్యూస్):

కారంపూడి మండల పరిషత్ ను గత ప్రభుత్వంలో వైసిపి కైవసం చేసుకోగా ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అవిశ్వాస తీర్మానం పెట్టగా ఎట్టకేలకు బుధవారం నెగ్గింది మండలంలో 15 ఎంపీటీసీ సభ్యులు ఉండగా సెప్టెంబర్ నెలలో టిడిపి ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస సమావేశం నిర్వహించాలని గురజాల ఆర్డీవో మురళిని కోరారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 22న అవిశ్వాస తీర్మానం సమావేశం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అవిశ్వాస సమావేశం జరిగింది వైఎస్ఆర్ సీపీకి చెందిన బొమ్మిన సావిత్రి కొంగర ఇందిరాదేవి కొమ్మిరెడ్డి విజయ మేకల శారద గైర్హాజరయ్యారు మిగిలిన 11 మంది సభ్యులతో అధికారులు అవిశ్వాస తీర్మానం సమావేశం నిర్వహించారు ఒప్పిచర్ల



ఎంపీటీసీ ఇరుకులపాయి శ్రీను ప్రతిపాదించగా గాదేవారిపల్లి ఎంపీటీసీ సభ్యులు కూనిరెడ్డి నాలుగో సైదా రెడ్డి బలపరచడంతో మిగిలిన 9 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు దీంతో కారం పూడి మండల పరిషత్ అవిశ్వాసం నెగ్గింది నివేదికను జడ్పీ సీఈఓ కు పంపుతున్నట్లు ఆర్డీవో మురళీకృష్ణ తెలిపారు అధికారుల నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే ఎంపీపీ ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

## ప్రభుత్వం కార్పొరేట్ బార్బర్ షాప్ లను వెంటనే తొలగించాలి బి సురేష్

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు
(శుభోదయం న్యూస్):


ప్రభుత్వం కార్పొరేట్ బార్బర్ షాప్ లో ఉన్న వెంటనే తొలగించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బి సురేష్ డిమాండ్ చేశారు బుధవారం ఆంధ్రప్రదేశ్ క్షవర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కార్పొరేట్ సెలూన్ షాపులను వ్యతిరేకిస్తూ వాటిని తొలగించాలని వాటి వలన వారి ఉపాధి దెబ్బతింటుందని గత రెండు రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు ఈరోజు వారి దీక్ష శిబిరాన్ని సందర్శించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్ డివిజన కమిటీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ డివిజన్ కమిటీ కార్యదర్శి బి, సురేష్ మాట్లాడుతూ క్షవర వృత్తిదారులు వంశపారపరంగా కులవృత్తిని నమ్ముకొని జీవనోపాధి పొందడం జరుగుతున్నది. ఈ వృత్తిలో పట్టణంలో దాదాపుగా 450 షాపులను ఏర్పాటు చేసుకొని 2000 కుటుంబాలు ఉపాధి పొందడం జరుగుతున్నది. ఇప్పుడు ఇతర కులాల వారు కార్పొరేట్ సెలూన్ షాపులను ఏర్పాటు చేస్తూ ఉండడంతో వారి కులవృత్తి అయిన క్షవర వృత్తి దెబ్బతిని వారి ఉపాధి అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడినది. వారు గత 50 రోజులుగా వారి కులవృత్తి దెబ్బ తినకుండా జరుపుతున్న పోరాటాల పైన ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టణంలో ఏర్పాటు చేసిన



కార్పొరేట్ సెలూన్ షాపులను వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకుంటూ వారికి ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రుణాలను ఇచ్చి క్షవర వృత్తిదారుల షాపులను అభివృద్ధి చేసుకోవడానికి తోడ్పాటు అందించాలని కోరుతూ వారి ఇతర డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి జిలాన్ రామాంజనేయులు ఐఎఫ్టియు కమిటీ సభ్యులు రామ్ దాస్ భాష విశ్వనాధ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):




సి.బెళగల్ మండల కార్యాలయంలోని మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ అధ్యక్షతన అర్థగణాంక అధికారి ఎస్. ఆదినారాయణ మండలంలోని అన్ని గ్రామ వ్యవసాయ సహాయకులకు పంటకోత ప్రయోగాల పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ఖరీఫ్ లో వేరుశనగ, కంది, పత్తి, కొర్ర ,సజ్జ వంటి పంటలకు సాధారణ పంటకోత ప్రయోగాలకు సంబంధించి రేండమ్ నెంబర్లు ఇచ్చారు. త్వరితగతిన ఫారం వన్ నింపి వివిధ రకాల పంటలలో దిగుబడిని లెక్కించాలని వ్యవసాయ అధికారి మరియు అర్థగనాంక అధికారి తెలియజేశారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్లోకి సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద వరి పంట యందు పంట కోత ప్రయోగం నిర్వహించాలని గ్రామ వ్యవసాయ శాఖలకు తెలియజేశారు. అదేవిధంగా రవి సీజన్ కి సంబంధించి శనగ విత్తనాలు పంపిణీ చేశారు, సీజన్లో సెనగ పంటపై కూడా పంటకోత ప్రయోగాలు నిర్వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ రైతు సేవా కేంద్ర ఇన్చార్జిలు మరియు ఎంపీవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



సి బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో రబి సీజన్ సందర్భంగా గ్రామంలో ఉన్న రైతులకు శనగల పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండగిరి చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని ఒక కింటం ప్రభుత్వం ధర 7800/- నిర్ణయించగా ప్రభుత్వం 25% సబ్సిడీ పోగా రైతులకు 5850/- మనం ప్రభుత్వం ద్వారా అందిస్తున్నాం అని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్ సొసైటీ చైర్మన్ బి చిన్న తిమ్మప్ప, అధికారులు లలిత, శశికాంత్, మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ఈకేవైసీ పూర్తి చేయాలన్న ఎంపీడీవో రామచంద్ర రెడ్డి

రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠం లో ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారు తప్పనిసరిగా తమ జాబ్ కార్డుకు పనులు ప్రారంభమయ్యే ముందు ఈ కేవైసీ చేయించుకోవాలని ఎంపీడీవో రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ కేవైసీ పూర్తి చేసినవారికి మాత్రమే ఉపాధి పనులు కల్పించబడతాయి. కాబట్టి, అందరు లబ్ధిదారులు వెంటనే తమ జాబ్ కార్డు కు పూర్తి చేయించుకోవలసిందిగా తెలిపారు. ఇంకా వివరాలు తెలుసుకోవాలంటే ఫీల్డ్ అసిస్టెంట్లను కలిసి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీవో హరికృష్ణ ఉన్నారు.

## రాళ్లపాడు ప్రాజెక్టు ను పరిశీలించిన సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ

లింగసముద్రం కె సురేష్(శుభోదయం న్యూస్):



వాయుగుండం ద్రోణి ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి తెలియజేయాలని కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీ అన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టును సందర్శించి ఆయన ప్రాజెక్టులోకి వచ్చే వరద నీటి అంచనా వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టును సందర్శించి వారిలో మం ర్ ఒ, మం పీ డీ ఒ మరియు ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.

## లింగసముద్రం మండలం లో కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన అధికారులు

లింగసముద్రం కె సురేష్(శుభోదయం న్యూస్):



లింగసముద్రం మండలం జంపాలవారిపాలెం గ్రామంలో వాటర్ ఆగిపోయిం నందున నీటిని వెలుపలకు పంపటానికి ఏర్పాటు చేయడమైనది కొన్ని గ్రామాల్లో వాగులు వంకలు పొంగి పొర్లుచుండగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఒ శ్రీనివాసులు మరియు తహసిల్దార్ కోటేశ్వరరావు తెలిపారు.

## బద్వేల్ పెద్ద చెరువును పరిశీలించిన నీటి సంఘం చైర్మన్ కొర్రపాటి సురేంద్ర

**బద్వేల్ నియోజకవర్గం**

రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లో బద్వేల్ పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బద్వేల్ పెద్ద చెరువులో నీటి సామర్థ్యం పెరగడం వల్ల నీటి సంఘం చైర్మన్ కొర్రపాటి సురేంద్ర అక్కడికి వెళ్లి పరిశీలించి చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో ఉండే ప్రజలకు ఎటువంటి సమస్యలు జరగకుండా అధికారులతో చర్చించి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది..

## సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ల(డి ఏ)కొరత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లా చింతలపూడి మండలం చింతలపూడి నగర పంచాయతీ పరిధిలోని పలు సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ల కొరత తీవ్రంగా కనిపిస్తోంది. దీంతో ప్రజలు తమ పనుల కోసం సచివాలయాలను సందర్శించినప్పటికీ, అవసరమైన సేవలు సమయానికి అందక ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు చెబుతూ విద్యార్థుల స్కాలర్ షిప్పు, రైస్ కార్డు మార్పులు, రెవెన్యూ సర్వీసులు కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు 1బి అడంగల్ ,హౌసింగ్ అప్లికేషన్లు వంటి డిజిటల్ ఆధారిత సేవలు ఆలస్యమవుతున్నాయి. అధికారులు, సిబ్బంది కొరత కారణంగా రోజులు తిరగాల్సి వస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చింతలపూడి నగర పంచాయతీ పరిధిలోని పలు సచివాలయాల్లో ఒకటి లేదా రెండు డిజిటల్ అసిస్టెంట్లు మాత్రమే పనిచేస్తుండగా, మిగిలిన పోస్టులు ఖాళీగా ఉన్నాయని సమాచారం. ఫలితంగా, పెరిగిన పని భారం మిగిలిన సిబ్బందిపై పడుతోంది. ప్రజల డిమాండ్ సచివాలయాల్లో అవసరమైన సిబ్బందిని నియమించి, ప్రజా సేవలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## కొట్టుకు పోయిన కల్వర్టుకు తాత్కాలిక మరమ్మతులు చేయించిన బి ఎమ్మెల్యే చిర్రి

జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):



జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం కల్వర్టు ఇటు వలె వర్షాలకు భారీ వరద ప్రవాహంలో పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బుధవారం వెళ్ళి కల్వర్టు తాత్కాలిక మరమ్మత్తులు చేయించి రాకపోకలు సాగేలా చేశారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ "తీవ్ర వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం నా బాధ్యత అన్నారు. వంకవారిగూడెం కల్వర్టు దెబ్బతినడంతో గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టాం అన్నారు. శాశ్వత పరిష్కారం కోసం సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చామని త్వరితగతిన కొత్త కల్వర్టు నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేయించేందుకు చర్యలు తీసుకుంటాం," అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.

## 385 మీటర్ల పొడవుతో సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం అగ్రహారం గ్రామంలో రోడ్లకు మహర్దశ పట్టనుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, అన్నారు. మైసన్నగూడెం అగ్రహారం గ్రామంలో 385 మీటర్లతో ఏర్పాటు చేసిన సిసి రోడ్లకు బుధవారం నాలుగు సీసీ రోడ్లను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు దాసరి చంద్ర శేషు, జడ్పిటిసి ప్రజా ప్రతినిధులు మండల అధికారులు గ్రామ మండల కూటమి నాయకులు పాల్గొన్నారు..

## సైబర్ క్రైమ్ మాదక ద్రవ్యాలు పై అవగాహన

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):




ఎస్పీ ఉమా మహేశ్వరరావు ఆదేశాల మేరకు రూరల్ సీఐ హరికృష్ణ నేతృత్వంలో పిట్టలవాని పాలెం మండలం చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని కేర్ హైస్కూల్ లోని విద్యార్థిని విద్యార్థులకు సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పిస్తున్న ఎస్ ఐ మర్రి వెంకట శివకుమార్

# వరంగల్ జిల్లాలో ఏసీబీ అధికారుల పేరుతో ఘరానా మోసం!

**ఆర్టీఏ అధికారుల నుంచి రూ.10.20 లక్షలు కాజేసిన దుండగులు**

వరంగల్ జిల్లా(శుభోదయం న్యూస్):




ప్రభుత్వ ఉద్యోగులే లక్ష్యం గా కొత్త తరహా మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఏసీబీ అధికారులమని నమ్మించి.. వరంగల్ ఆర్టీఏ అధికారుల నుంచి ఏకంగా రూ.10.20 లక్షలు కాజేశారు. దుండగు లు ఇటీవల జరిగిన ఈ ఘటన వరంగల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. కొద్ది రోజుల క్రితం వరంగల్ ఆర్డీఏ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించి, అవినీతికి సంబంధించిన కొన్ని అంశాలను గుర్తించారు. ఈ తనిఖీల గురించి తెలుసుకున్న కేటుగాళ్లు.. హలో నేను ఏసీబీ డిఎస్పి ని మాట్లాడుతున్నా. మీరు లంచం బాగా తీసుకుంటు న్నరట మీ మీద మాకు ఫిర్యాదు వచ్చింది సెటిల్మెంట్ చేసుకోండి అర్జెంటుగా డబ్బులు ఆన్లైన్లో అకౌంట్ కు పంపించండి అంటూ ఓ అగంతకుడు వరంగల్ జిల్లాలో ఇద్దరు అధికారులకు ఫోన్లు చేశాడు. అవినీతి కేసులో అరెస్టు కాకుండా ఉండాలంటే.. తాము అడిగినంత డబ్బు చెల్లించాలని ఆర్టీఏ అధికా రులను బెదిరించారు. ఆందోళన చెందిన ఆర్టీఏ అధికారులు .. దుండగు లకు దశలవారీగా రూ.10. 20 లక్షలు చెల్లించారు. దుండగులతో ఫోన్లో మాట్లాడుతున్న క్రమంలో ఒక ఆర్టీఏ అధికారికి అనుమానం వచ్చింది. దీంతో వారు నేరుగా అసలు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ డీఎస్పీ వెంటనే దీనిపై విచారణకు ఆదేశించారు. ఏసీబీ అధికారులు చేసిన విచారణ ద్వారా.. తాము నకిలీ అధికారుల బారిన పడి మోసపోయామని సదరు ఆర్టీఏ అధికారులు గ్రహించారు. అనంతరం మోసగాళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ తరహా మోసాలు కేవలం ఆర్టీఏ అధికారులకే పరిమి తం కాలేదు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఆధునిక సాంకేతి కతను ఉపయోగించి ఉద్యోగులను, సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారు. ఉన్నతాధికారులు లేదా మంత్రుల వాయిస్‌ను ఏఐ ద్వారా సృష్టించి అత్యవ సరంగా డబ్బులు అడుగుతున్నారు. బ్యాంక్ ఉద్యోగులు లేదా టెలికాం ఆపరేటర్లమని చెప్పి కేవైసీ అప్‌డేట్ పేరుతో ఓటీపీలు అడిగి ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, సాధారణ ప్రజలు మోసపోకుండా ఉండాలంటే జాగ్రత్తలు తప్పనిసరి అని అధికారులు చెబుతున్నారు.ఏసీబీ, పోలీస్ లేదా ఆదాయపు పన్ను శాఖ ఐటీ వంటి అధికారిక ఏజెన్సీల నుంచి ఫోన్ కాల్ వచ్చినట్లయితే ముందుగా ఆ అధికారి వివరాలు తీసుకొని ఆ శాఖ అధికారిక కార్యాలయాన్ని సంప్రదించి ధృవీకరించుకోవాలి. అధికారిక విచారణలు లేదా ప్రభుత్వ లావాదేవీల కోసం అధికారులు ఎప్పుడూ ఫోన్ ద్వారా డబ్బును లేదా వ్యక్తిగత బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయమని అడగరు. డబ్బు అడిగితే అది మోసమేనని అనుమానిం చాలి. ఫోన్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ లేదా ఆధార్ నంబర్ ను చెప్పవద్దు. ఏదైనా కాల్ లేదా మెసేజ్ అనుమానాస్పదంగా అనిపిస్తే.. వెంటనే స్థానిక పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫిర్యాదు చెయ్యండి.

# పేరుకే విచారణ జిల్లా అధికారుల మద్దతు అంతా పనిచేయని వెటర్నరీ డాక్టర్లకే

**ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్**

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):




బద్వేల్ మండలంలో విధుల పట్ల అలసత్వం వహిస్తున్న వెటర్నరీ డాక్టర్లపై పశు వైద్యశాలల జాయింట్ డైరెక్టర్ తూతూ మంత్రంగా విచారణ జరిపారని అఖిలభారత యువజన సమాఖ్య కడప జిల్లా అధ్యక్షులు పెద్దల్లపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ........ బద్వేలు మండలంలోని చెన్నకేశం పల్లె వెటర్నరీ డాక్టర్ లక్ష్మీనరసయ్య తిరువెంగళాపురం వెటర్నరీ డాక్టర్ పవన్ కుమార్ లు మరియు సిబ్బంది విధులకు సక్రమంగా రాకుండా పశు వైద్యశాల తెరవకుండా వస్తే మధ్యాహ్నం వరకే ఉంటూ మధ్యాహ్నం నుండి అందుబాటులో లేని వెటర్నరీ డాక్టర్లు మరియు సిబ్బందిని విధుల నుండి తొలగించాలని యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు చేసి జిల్లా అధికారులకు గ్రామస్తులు ఇచ్చిన వినతి పత్రాలతో సహా ఆధారాలతో ఇస్తే పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ చర్యలు తీసుకోవాల్సిన వెటర్నరీ డాక్టర్లను తమ కార్యాలయానికి పిలిపించుకొని తూతూ మంత్రంగా విచారణ చేసి చెన్నకేశం పల్లె గ్రామానికి వచ్చి కొంతమందితో సార్ మంచివాడు బాగా పని చేస్తాడు అని చెప్పి వాళ్ళు తప్పుగా రాసినారు అని చెప్పి మా మీద బురద చల్లడం జరిగింది. నాలుగు నెలలుగా విధుల్లో లేరు పశువైద్యశాల తెరవడం లేదు మధ్యాహ్నం వరకే ఉంటున్నారు వెటర్నరీ డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల వందల కొద్ది మూగజీవాలు చనిపోయాయని గ్రామస్తులు రాతపూర్వకంగా తెలియజేశారని మేము జిల్లా అధికారులకు వినతిపత్రం ఇస్తే దానిని తప్పుడు వార్త గా చిత్రీకరించడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ మూగజీవాల చావుకు కారణమైన వెటర్నరీ డాక్టర్లపై వారికి మద్దతుగా నిలిచిన జాయింట్ డైరెక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై నిరంతరం పని చేసే మాపై ఈ విధంగా మాట్లాడటం సమంజసం కాదని ఆయన అన్నారు.తక్షణమే విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వెటర్నరీ డాక్టర్లను విధులనుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఏరియా నాయకులు రామకృష్ణ, బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మునిరత్నం, భరత్ లు పాల్గొన్నారు.

# నకిలీ ఓట్లపై ఎంక్వయిరీ చేయాలని ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన జడ్పీటిసి పోల్ రెడ్డి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



కడప జిల్లా బద్వేల్ మండలం పుట్టాయపల్లి గ్రామంలోని స్థానిక సచివాలయంలో ఈరోజు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు ఉపఎన్నికల నమోదు అధికారి ఉదయ భాస్కర్ రాజు సమక్షంలో నకిలీ ఓట్లపై విచారణ జరిగింది ఈ సందర్భంగా పుట్టాయపల్లె సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి మాట్లాడుతూ ఆ గ్రామ ప్రజల సూచన మేరకు ఈరోజు ఊరులో దండోరా వేయించి గ్రామసభ కార్యక్రమంలో మేము పాల్గొనడం జరిగిందని కొంతమంది స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అక్రమ మార్గంలో ఎలాగైనా గెలవాలని రాజకీయ ఉద్దేశంతో కొందరు వారి స్వార్థ పరులు పన్నన కుట్రలో భాగంగా ఇక్కడ స్థిర నివాసం లేని పక్క మండలాలు మరియు పక్క నియోజకవర్గంలో స్థిర నివాసం ఉండే వారి బంధువుల ఓట్లను చట్టంలోని లొసుకులు ఆధారంగా మా గ్రామ పంచాయతీ జాబితాలో చేర్చి రాజకీయ లబ్ధి పొందాలని ఉన్నారని మాకు పూర్తిగా అవగతం అవుతుందన్నారు గతంలో కూడా 2009లో ఇలానే ప్రయత్నం చేసి ఆ రెండు గ్రామాలలో గొడవలకు కారణమయ్యారు అప్పుడు మా గ్రామస్తులపై బద్వేల్ రూలర్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేశారని ఇక్కడ స్థిర నివాసం లేని ఇలాంటి వారి అభ్యర్థనను ఆమోదించిన ఎడల మా గ్రామ పంచాయతీలలో చాలా సమస్యలు కావడమే కాకుండా శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు కావున అలాంటి గొడవలకు ఇబ్బంది లేకుండా ఓటర్ జాబితాలో చేర్చాలని ఉప ఎన్నికల అధికారి దృష్టికి తెచ్చామని దీనిపై వారు సమగ్ర విచారణ చేసి నకిలీ ఓటర్లను తొలగించాలని గ్రామంలో శాంతిభద్రతలకు అవకాశం కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పెద్ద పోలిరెడ్డి, బద్వేల్ చిన్న పోలిరెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ బీరం పెంచల్ రెడ్డి మరియు గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు

# నూతన సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు

ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):




యర్రగొండపాలెం మండల పోలీసు స్టేషనులో నూతనంగా సీఐ.అజయ్ కుమార్ ఇటీవల యర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా బుదవారం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలను తెలిపారు. యర్రగొండపాలెం మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి సుబ్బారావు తెలుగు యువత జిల్లా కార్యదర్శి వేగినాటి శ్రీనివాస్‌లతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణంలోని సర్కిల్ ఇన్స్ పెక్టర్ కార్యాలయంలో సీఐ అజయ్ కూమార్ ను కలిసి పూలమాలలు వేసి సన్మానించారు ఆతరువాత ఆయనకు స్వీట్లు తినిపించి అభినందించారు ఈ సందర్భంగా అజయ్ కూమార్ తనను అభినందించడానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులతో సరదాగా మాట్లాడుతూ వారి పేర్లను అడిగి కరచలనం చేసారు ఆ తరువాత ఇష్టాగోష్టిగా చర్చిస్తూ పట్టణ పంచాయతీ లో ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువ ఉందని దీని వల్ల ప్రజలు పలు ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా వినుకొండ సెంటర్ లో తరచు జరిగే ట్రాఫిక్ సమస్యను ఆయన దృష్టికి తెచ్చారు యర్రగొండపాలెం నుంచి వినుకొండ తెనాలి వైపు నడిచే బస్సులు అక్కడి మలుపు వద్ద గంటల తరబడి రోడ్డుకు అడ్డంగా నిలుపు తుండటంతో అక్కడి సెంటర్ నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు అల్లాడి పోతున్నారని ఈ సమస్యను తీర్చాలని గారిని కోరారు అక్కడ ప్రవేట్ కార్పోరెట్ ఆసుపత్రి ఉండటంవల్ల తరచు ఎమర్జెన్సీ కేసులు వస్తు ఉంటాయని ఇక్కడ తరచు జరిగే ట్రాఫిక్ సమస్యవల్ల రోగులు ట్రాఫిక్ లో ఇరుక్కుని ఇబ్బంది పడుతున్నా విషయం ఆయన దృష్టికి తెచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి కాపునాయకులు తోటామహేశ్ నాయుడు ఎస్టీనాయకులు మంత్రునాయక్ అంజయ్య బీసీనాయకులు సత్యానారయణ గౌడ్ సోసైటి అధ్యక్షులు యాపర్తి వీరయ్య వెంకటాద్రిపాలెం సర్పంచ్ శ్రీశైలపతి నాయుడు పట్టణ అధ్యక్షులు మల్లిఖార్జున పంచాయితీ నెంబర్ చేదూరి కిశోర్ లతో పాటు ఆపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాదాయ భూముల అభివృద్ధికి, గ్రామస్తులు సహకరించాలి

ఏలూరు జిల్లా, ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా కోయిలగూడెం లో దేవాదాయ భూముల అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని దేవదాయ శాఖ కార్యదర్శి లక్ష్మీ తెలిపారు. కొయ్యలగూడెం పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న 96 సెంట్ల దేవదాయ భూమిని, దేవదాయ శాఖ అధికారులు ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు సర్వే జరిపించి, దేవాదాయ భూమి అన్యాక్రాంతం కాకుండా ఉండడానికి భూమి చుట్టూ బుధవారం ఫినిషింగ్ వేయడం జరిగింది. కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ వ్యాపార సముదాయానికి, షాపింగ్ మాల్ కు, ప్రజలకు అవసరమయ్యే ఇతర వ్యాపారాలకు స్థలాన్ని దేవదాయ శాఖ ద్వారా లీజుకు ఇవ్వడం జరుగుతుందని, కావలసినవారు దేవదయ శాఖ అధికారులను సంప్రదించాలని, దేవదాయ భూముల అభివృద్ధికి గ్రామస్తులంతా సహకరించాలని ఆమె పేర్కొన్నారు.

# పొదలకూరు , సైదాపురం మధ్య నిలిచిపోయిన రాకపోకలు





నెల్లూరు జిల్లా, ప్రతినిధి శ్రీనివాసులు (శుభోదయం న్యూస్):

సైదాపురం మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కలిచేడు, తురిమెర్ల మధ్య నున్న పిన్నేరు వాగుకు వచ్చే వరద నీరు మరియు కండలేరు నుంచి వచ్చే నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో సైదాపురం, పొదలకూరు మధ్య రెండు రోజులనుండి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎమ్. ఆర్. ఓ సుభద్ర మరియు ఆర్. ఐ మరియు రెవిన్యూ సిబ్బంది పిన్నేరు వాగును పరిశీలించి వాహనాలు రాకుండ రోడ్డుకు అడ్డంగా కంప వేయించి తగు జాగ్రత్తలు చూడవలసింది గా వి ఆర్ ఓ లకు చూచించింది. అదేవిధంగా పిన్నేరు వాగును పరిశీలించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. వి.రామ్మోహన్ రెడ్డి పిన్నేరు వాగును పరిశీలించి రహదారిపై రాకపోకలు కొనసాగకుండా పటిష్ట చర్యలను చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అలాగే తురిమెర్ల, గిద్దలూరు, ఊటుకూరు సచివాలయాలను సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేసి సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని మరియు సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎం.పీ.డీవో. రమణయ్య ఆర్. డబ్ల్యూ.ఎస్, ఏ.ఈ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక టిప్పర్ను అడ్డుకున్న గ్రామ సర్పంచ్.

టీ నర్సాపురం మండల, రిపోర్టర్ మంగరాజు(శుభోదయం న్యూస్):




టి.నర్సాపురం మండలం కొల్లువారిగూడెం గ్రామ సమీపంలో ఆంధ్ర నుండి తెలంగాణకు అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రిప్పర్ను అడ్డుకున్న గ్రామస్తులు, మరియు గ్రామ సర్పంచ్, విచారణ నిమిత్తం 04 0396 ఇసుక టిప్పర్ టి.నర్సాపురం పోలీస్ స్టేషన్ కి తరలించడంజరిగింది. బడా నేతలు తన వెంట ఉన్నారంటున్న ఇసుక మాఫియా కి చెందిన తెలంగాణ వాసి గద్దల శ్రీను, అంటున్న వైనం ఇతర రాష్ట్రాలకు అక్రమ ఇసుక తరలింపు పై ప్రత్యేక దృష్టి సారించే విధంగా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం చర్య తీసుకోవాలని పలువురు అభిప్రాయపడ్డారు...

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):





నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయటానికి చర్యలు తీసుకోవాలని చింతలపూడి ఎమ్మెల్యే శ్రీ సొంగా రోషన్ కుమార్ ఏలూరు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం లో బుధవారం శ్రీమతి వెట్రిసెల్వి ని కోరారు చింతలపూడి ,లింగపాలెం మండలాలను ఏలూరు రెవెన్యూ డివిజన్ లో విలీనం చేయాలని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు తగిన నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ను శాసనసభ్యులు కోరారు.

## కార్తీక మాస మహోత్సవాలకు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):





జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో వేసి ఉన్న శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో బుధవారం కార్తీక మాస మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. దీంతో ఆలయ పూజారులు చింతలపూడి ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్తీక మాస మహోత్సవాలను ప్రారంభించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకోని, అన్నదాన కార్యక్రమానికి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కూటమి నాయకులు దాసరి చంద్ర శేషు, మేక ఈశ్వరయ్య, పరిమి సత్యనారాయణ, రాజాన సత్యనారాయణ, తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు..

## రాష్ట్ర సిపిఐ పార్టీ నూతన కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో రాష్ట్ర సిపిఐ పార్టీ నూతన కార్యదర్శిగా ఎన్నికైన విద్యావంతుడైన యువ నేత గుజ్జుల ఈశ్వరయ్యకు కొయ్యలగూడెం సిపిఐ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విశిష్ట సేవలు అందించడం జరిగిందని, ఎంతోమంది యువతను పార్టీకి అందించిన ఈశ్వరయ్య ఏఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కాలంలో విద్యార్థులకు శాస్త్రీయ విద్యా విధానం అందించార ని నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల డిమాండ్ చేస్తూ ఉత్తరాంధ్ర నుండి కోస్తా ఆంధ్ర మీదుగా రాయలసీమ వరకు పదుల సంఖ్యలో యువజన సమైక్య శ్రేణులతో సైకిల్ యాత్ర నిర్వహించిన కామ్రేడ్ ఈశ్వరయ్య కడప జిల్లా సిపిఐ కార్యదర్శిగా విశిష్ట సేవలు అందించిన ఆయన భవిష్యత్తులో జాతీయ స్థాయిలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆంజనేయరాజు సహాయ కార్యదర్శి లక్క లక్ష్మణరావు, సీనియర్ నాయకులు దుగ్గిరా నారాయణరావు, పట్టణ అధ్యక్షుడు ఎస్.కె బాజీ హర్షం వ్యక్తం చేశారు.

## తుఫాన్ ప్రభావం వలన మండల ప్రజలు అప్రమత్తంతో ఉండాలి

**కలవగుంట - భరత్ రెడ్డి**

తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):



బంగాళాఖాతంలో ఏర్పడుతున్న వరుస అల్పపీడనాలతో భారీగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచనల మేరకు ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా సీజనల్ ప్రబలకుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తగు జాగ్రత్తలపై దృష్టి పెట్టాలన్నారు. వంకలు, వాగులు, నదులు పొంగిపొర్లుతున్నాయని... చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయని... ఈ ప్రాంతాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. పిల్లలను చెరువులు, వాగులు, వంకల వద్దకు పంపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కలవగుంట భరత్ రెడ్డి సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ... ప్రజలకు అండగా నిలవాలని ఆయన కోరుకున్నారు.

# 'నాగబంధం' విడుదల ఎప్పుడంటే...!



అభిషేక్ నామా నాగబంధం-ది సీక్రెట్ ట్రెజర్ అనే పాన్-ఇండియా పౌరాణిక సాహసం ప్రాజెక్ట్ ని ప్రకటించారు. విరాట్ కర్నా ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం పురాతన ఇతిహాసాలు మరియు ఆధ్యాత్మిక రహస్యాలలో పాతుకుపోయిన గ్రిప్పింగ్ ప్రయాణంలో ప్రేక్షకులను తీసుకుంటుంది. తాజాగా ఇప్పుడు లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, ఈ సినిమాని మార్చి 19న ఉగాది సందర్భంగా విడుదల చేయటానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. నభా నటేష్ మరియు ఈశ్వర్య మీనన్ ఈ సినిమాలో మహిళా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ, మరియు దీ.నా. అవినాష్ కీలక పాత్రలో నటిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్ సహకారంతో నిక్ స్టూడియో కింద కిషోర్ అన్నపు రెడ్డి ఈ చిత్రాన్ని గొప్ప స్థాయిలో నిర్మించారు. సౌందర్ రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీ, అభే సంగీతం, కళ్యాణ్ చక్రవర్తి డైలాగ్స్, సంతోష్ కామిరెడ్డి ఎడిటింగ్. అశోక్ కుమార్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ మరియు మలయాళంలో ఏకకాలంలో విడుదలకు సిద్ధంగా ఉంది.



# 'కే-ర్యాంప్' బ్లాక్ బస్టర్ టూర్ వివరాలు

జైన్స్ నాని దర్శకత్వంలో టాలీవుడ్ యువ నటుడు కిరణ్ అబ్బావరం ప్రధాన పాత్రలో నటించిన 'కె-ర్యాంప్' అక్టోబర్ 18న గ్రాండ్ దీపావళి సందర్భంగా విడుదల అయ్యింది. ఈ సినిమా విడుదలైన అన్ని చోట్ల మిక్స్ రివ్యూస్ ని అందుకుంటుంది. తాజాగా ఇప్పుడు మూవీ మేకర్స్, ఈ రోమ్-కామ్ ఎంటర్టైనర్ యొక్క బ్లాక్ బస్టర్ టూర్ వివరాలని వెల్లడించారు. అక్టోబర్ 22న నెల్లూరు మరియు కడపలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ చిత్రంలో యుక్తి థారెజా మహిళా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో సాయి కుమార్, నరేష్ విజయకృష్ణ, కమ్నా జెత్మమానీ, మురళీధర్ గౌడ్, వెన్నెలా కిషోర్, సీత మరియు ఇతరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి సంగీతాన్ని చైతన్ భర్ద్వాజ్ స్వరపరిచారు. హస్యా సినిమాలు మరియు రుద్రాన్ష్ సెల్యులాయిడ్ కింద రాజేష్ దండా మరియు శివ బొమ్మక్కు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

# సంక్రాంతికి వినోదాల విందు



తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న హీరో నవీన్ పొలిశెట్టి మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు.తాజాగా ఈ చిత్రం నుండి దీపావళి ప్రత్యేక ప్రోమో విడుదలైంది. నవ్వుల టపాసులను తలపిస్తున్న ఈ ప్రోమో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.2026 సంక్రాంతికి ప్రేక్షకులకు నవ్వులతో నిండిన అసలైన పండుగకు హామీ ఇచ్చేలా ఈ ప్రోమో ఉండటం విశేషం.రెండు నిమిషాల ఇరవై ఎనిమిది సెకన్ల నిడివితో రూపొందిన ఈ దీపావళి ప్రోమో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అతి కొద్దిమంది మాత్రమే నిమిషంలో ఇంతటి వినోదాన్ని పంచగలరు. అభిమానులు దీనిని 'ఒక నవ్వుల అల్లరి', 'వినోదాల విందు', 'అసలైన పండుగ సినిమా' అని పిలుస్తున్నారు.హాస్యం తాజాదనంతో ఉండి ప్రేక్షకులను మెప్పించే కథలను ఎంచుకోవడంలో నవీన్ మరోసారి తన నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు. ప్రేక్షకుల ఉత్సాహాన్ని మరింత పెంచుతూ.. ఈ భారీ అంచనాలున్న చిత్రం నుండి మొదటి గీతం త్వరలో విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో మారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన దీపావళి ప్రోమో ఆ అంచనాలను రెట్టింపు చేసి, అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లలో ఒకటిగా ఈ చిత్రాన్ని నిలిపింది.



# 'ఆ సినిమాతో తీవ్ర నిరాశ.. అంగీకరించక తప్పదు'



అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం బైసన్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది. విక్రమ్ తనయుడు ధ్రువ్ హీరోగా వస్తోన్న బైసన్ మూవీ తెలుగులోనూ రిలీజవుతోంది. ఇప్పటికే కోలీవుడ్‌లో విడుదలైన ఈ సినిమాకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ నేపథ్యంలోనే టాలీవుడ్ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం బైసన్ మూవీ ప్రమోషన్లతో బిజీగా ఉంది ముద్దుగుమ్మ. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన తన మూవీ పరదా గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తెలుగులో తాను నటించిన పరదా మూవీ బాక్సాఫీస్ రిజల్ట్ తనను తీవ్రంగా నిరాశపర్చిందని తెలిపింది. ఇలాంటి ఫలితం తాను ఊహించలేదని వెల్లడించింది. పరదా మూవీ రెస్పాన్స్ చూసి చాలా బాధపడ్డానని పేర్కొంది. ఈ ఏడాది తాను నటించిన ప్రాజెక్టులు ఆశించిన విజయాన్ని సాధించలేదన్నారు. ఈ విషయాన్ని అంగీకరించక తప్పడం లేదని వివరించింది. ఆగస్టులో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దారుణంగా విఫలమైన సంగతి తెలిసిందే. అనుపమ మాట్లాడుతూ..'మనం చేసే ప్రతి చిత్రానికి అది బాగానే వస్తుందని అనుకుంటాం. ప్రేక్షకులందరూ మన సినిమా ఇష్టపడతారని ఆశిస్తున్నాం. అది తప్పనిసరిగా బాక్సాఫీస్ వద్ద హిట్ కాకపోయినా.. నేను ప్రతి చిత్రంలో విభిన్న పాత్రలను పోషించడానికి ప్రయత్నిస్తున్నా. కిష్కింధపురి పాత్ర.. బైసన్ రోల్ ఒకటి కాదు. ఏదైనా నా సినిమా విజయం సాధించినప్పుడు.. మంచి సినిమాలు చేయడానికి.. స్క్రిప్ట్‌లను తెలివిగా ఎంచుకోవడానికి తోడ్పడుతుంది' అని పంచుకుంది. కాగా.. రూ. 15 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన పరదా ప్రపంచవ్యాప్తంగా కేవలం రూ. 1.2 కోట్లు మాత్రమే వసూలు చేసింది. ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహించిన పరదా ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఆగస్టు 22న థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ అమెజాన్ ప్రైమ్‌లో అందుబాటులో ఉంది. బాక్సాఫీస్ వద్ద పెద్దగా రాణించలేని ఈ సినిమాకు..ఓటీటీలో అద్భుతమైన రెస్పాన్స్‌ను సొంతం చేసుకుంది. ఈ చిత్రంలో సంగీత, దర్శనా రాజేంద్రన్, రాగ్ మయూర్, రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీని విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువ నిర్మించారు. చాలా కాలంగా ఉన్న ఆచారంలో భాగంగా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి ఓ గ్రామానికి చెందిన యువతి కథగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు.

# లోక తెలుగులో తీస్తే డిజాస్టర్!

మలయాళంలో బాక్సాఫీస్ రికార్డులన్నీ కొల్లగొడుతూ రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సంచలనం రేపింది లోక-చాప్టర్ 1 సినిమా. ఇది లేడీ ఓరియెంటెడ్ మూవీ కావడం విశేషం. సౌత్ ఇండియాలో వచ్చిన ఫస్ట్ లేడీ ఓరియెంటెడ్ సూపర్ హీరో మూవీ ఇది. ఈ చిత్రాన్ని తెలుగులో కొత్త లోక-చాప్టర్ 1 పేరుతో రిలీజ్ చేసి మంచి ఫలితాన్నందుకున్నాడు ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ. ఐతే మలయాళం మూవీ కాబట్టి ఈ సినిమాను ఆదరించారు కానీ.. నేరుగా తెలుగులో తీసి రిలీజ్ చేసి ఉంటే అది డిజాస్టర్ అయ్యేది అంటున్నాడు నాగవంశీ. తన బేనర్ నుంచి రాబోతున్న కొత్త చిత్రం మాస్ జాతర ప్రమోషన్లలో భాగంగా నాగవంశీ.. హీరో రవితేజతో కలిసి ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ ఇంటర్వ్యూ చేసింది మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల దర్శకుడు కళ్యాణ్ శంకర్ కావడం విశేషం. ఈ ముగ్గురూ కలిసి తెలుగు ప్రేక్షకుల సినీ అభిరుచి గురించి.. సోషల్ మీడియాలో సినిమా చర్చలు పెట్టే వాళ్ల గురించి మాట్లాడారు. ఈ క్రమంలోనే నాగవంశీ.. లోక మూవీ గురించి మాట్లాడాడు. ఆ సినిమాను తెలుగులో తీస్తే లాజిక్కుల గురించి మాట్లాడి, ఇదేం సినిమా అని ఫ్లాప్ చేసేవాళ్లని అన్నాడు. మన ఆడియన్స్ ఎప్పుడు ఏ సినిమాను ఆదరిస్తారో చెప్పలేమని అతనన్నాడు. లిటిల్ హార్ట్స్ అనే సినిమాలో హీరో హీరోయిన్లు, దర్శకుడు ఎవరో తెలియదని.. అయినా దానికి ప్రిమియర్స్ వేస్తే అడ్వాన్స్ బుకింగ్స్ గట్టిగా జరిగాయని.. సినిమా ఎవ్వరూ ఊహించనంత పెద్ద హిట్ అయిందని నాగవంశీ అన్నాడు. సంక్రాంతి, దసరా, దీపావళి లాంటి పండుగలకు మాస్ సినిమాలు తీస్తే ఆహా ఓహో అంటారని.. మిగతా టైంలో మాస్ సినిమాలు వస్తే రొటీన్ అని ముద్ర వేసేస్తారని, నాగవంశీతో పాటు రవితేజ కూడా కామెంట్ చేశాడు. కరోనా తర్వాత ఓటీటీలో సినిమాలు చూసేవాళ్లు పెరిగిపోయారని.. వాళ్లు థియేటర్లకు వచ్చి సినిమాలు చూడరని.. కానీ మాస్ సినిమాల గురించి మాత్రం తేలిగ్గా కామెంట్ చేస్తారని రవితేజ అన్నాడు.